
# అన్ని రంగాల్లో పోటీ పడుతున్న మహిళామణులు

## టిజివోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరికి ఆత్మీయ ఘన సత్కారం




- జిల్లా అధికారులలో సగభాగం మహిళలు ఉండటం అభినందనీయం
- ప్రతి ఒక్కరూ మహిళలకు అన్ని విషయాల్లో సహాయసహకారాలు అందించాలి
- మహిళా అధికారులకు సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలి
- గెజిటెడ్ అధికారుల యూనియన్ కార్యాలయం మంజూరు చేయాలి
- తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు
- జిల్లా అధ్యక్షులు సంగం వెంకటపుల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం




**కొత్తగూడెం, మార్చి19(కెరటం ప్రతినిధి)**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళా మణులు అన్ని రంగాల్లో పోటీ పడుతూ ముందుకు సాగుతున్నారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా అధికారులలో సగభాగం మహిళలు ఉండటం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ మహిళలకు అన్ని విషయాల్లో సహాయసహకారాలు అందించాలని, మహిళా అధికారులకు సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలని, జిల్లాలో గెజిటెడ్ అధికారుల యూనియన్ కార్యాలయం మంజూరు చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు వేడుకలు కొత్తగూడెం క్లబ్‌లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ.. మహిళలు నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీతోని పోటీపడి మరి అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారని, మహిళలు ఉద్యోగాలలో, రాజకీయాలలో, కుటుంబ పోషణలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని, ఉద్యోగస్తులైన మహిళా అధికారులు తమ ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ పోషణ కూడా చూసుకుంటూ ముందుకు వెళ్తున్నారని, వారి సహకారం ఓపికకు చేతులెత్తి మొక్కలని సూచించారు. అందరూ మహిళలకు కుటుంబ వ్యవహారాలలో ఉద్యోగ వ్యవహారాలలో సహకరించి వారికి ఉన్న సమస్యలను అర్థం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా అధికారులలో సగభాగం మహిళలు ఉండటం జిల్లా పాలనాధికారిగా మహిళా జిల్లాని ముందుకు నడిపించడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, వారందరి సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో నడుస్తుందని వివరించారు. మహిళా అధికారులకు రావలసిన కల్పించవలసిన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలని వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం గెజిటెడ్ అధికారులు సమావేశం కావడానికి వారి సమస్యలను చర్చించడానికి కనీసం యూనియన్ కార్యాలయాలు కూడా అందుబాటులో లేవని, వాటిని ప్రభుత్వం మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధికారులకు, వివిధ డిపార్ట్మెంట్లో పని చేసే మహిళా అధికారులకు, వారి సేవలను గౌరవిస్తూ సన్మానించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న పేద మహిళ విద్యార్థులకు సుమారు 40 మందికి నూతన వస్త్రాలు టీజీవో తరపున బహుకరించటం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు, అన్ని సంఘాల నాయకులు, సభ్యులు ఏలూరు శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారులు డాక్టర్ పి విజయ్ కుమార్, కార్యదర్శి కష్టాల వెంకటేశ్వర్లు, కోశాధికారి బి.దస్రు, అసోసియేషన్ అధ్యక్షులు అబ్రహం, డివిజన్ అధ్యక్షులు జై తిరుపతి, కార్యదర్శి ఎన్ కనకదుర్గ, మహిళా అధ్యక్షురాలు, జిల్లా అధికారులు దుర్గమ్మ, రుక్మిణి దేవి, విజేత, తిరుమలేష్, యు.శ్రీనివాస్, దన్‌సింగ్, ఎం శ్రీనివాస్, మోదుగ వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా టీజీవో కార్యదర్శి యాదాద్రి, టీఎన్జీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అమర్‌నేని రామారావు, కార్యదర్శి చైతన్య భార్గవ్, వివిధ సంఘాల ఉద్యోగ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్య సంఘం ఔదార్యం

- జిల్లా గ్రంథాలయానికి ఇన్వర్టర్ వితరణ
- విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి
- ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు దారా నగేష్



**కొత్తగూడెం, మార్చి19(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా గ్రంథాలయ మునకు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు దారా నగేష్ ఆధ్వర్యంలో ఇన్వర్టర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు దారా నగేష్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు జిల్లా గ్రంథాలయానికి వచ్చి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థుల అవసరాలు నిమిత్తం ఇన్వర్టర్‌ను వితరణ చేస్తున్నామని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు మంచిగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రంథాలయానికి ఇన్వర్టర్ అందజేయడం పట్ల పలువురి ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు డి.వరలక్ష్మి దేవి, జి. మణి మృదుల, ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు దారా రమేష్, కొయ్యడా నగేష్, నరేంద్రుల రుషి కుమార్, జూలూరి ఆనంద్, దారా శీను, గణేష్, కిరణ్, పాఠకులు పాల్గొన్నారు.

